www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -84 సోమవారం 23 జూన్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# యుద్ధంలోకి అమెరికా




## ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలపై అమెరికా 'మిడ్‌నైట్ హ్యామర్' పేరుతో దాడి

ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ అణు కేంద్రాలపై భీకర దాడులు

ఇరాన్‌లో అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడమే ధ్యేయమని అమెరికా స్పష్టం




2లో

**జూన్ 22 ప్రజావినికిడి,:**
ఇరాన్ అణు కార్యక్రమానికి గట్టి దెబ్బ తగిలేలా అమెరికా భారీ వైమానిక దాడులకు దిగింది. గత కొన్ని దశాబ్దాలలో ఇదే అతిపెద్ద వైమానిక చర్య అని భావిస్తున్నారు. ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్‌లలో ఉన్న కీలక అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడులు జరిపినట్లు అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ ధృవీకరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యక్ష ఆదేశాలతో 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరుతో చేపట్టిన ఈ చర్య "అద్భుతమైన, సంపూర్ణ విజయం" సాధించిందని ఆయన ఆదివారం ఒక విలేకరుల సమావేశంలో ప్రకటించారు."అధ్యక్షుడు ట్రంప్ రూపొందించిన ఈ ఆపరేషన్ సాహసోపేతమైనది, అద్భుతమైనది. అమెరికా నిరోధక శక్తి తిరిగి వచ్చిందని ఇది ప్రపంచానికి చాటింది. ఈ అధ్యక్షుడు మాట్లాడితే ప్రపంచం వినాలి" అని హెగ్సెత్ స్పష్టం చేశారు.

# చమురు ధరలు ఆకాశానికి?

- హార్ముజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంటు ఆమోదం...
- చమురు ధర భారీగా పెరిగే చాన్స్!
- ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా వైమానిక దాడులు
- హార్ముజ్ జలసంధి మూసివేతకు ఇరాన్ పార్లమెంట్ ఓటు
- తుది నిర్ణయం తీసుకోనున్న సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్, ఖమేనీ
- "ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్" తో అణు స్థావరాలు ధ్వంసం అన్న ట్రంప్
- జలసంధి మూతపడితే చమురు ధరలు ఆకాశానికి

2లో






# ఇండ్లు ఇవ్వకుండా ఓట్లు అడగం

**నల్లగొండ జూన్ 22 ప్రజావినికిడి,:**
రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి తీరుతామని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగబోమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా, నకిరేకల్ మినీ స్టేడియంలో స్థానిక ఎంఎల్ఎ వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపిక చేసిన 3,500 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మిగతాది 2లో...

# 'సుపరిపాలనలో తొలి అడుగు'

కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి సందర్భంగా నేడు ప్రత్యేక కార్యక్రమం

కలెక్టర్లు, ఎస్పీలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు

ఏడాది సంక్షేమం, అభివృద్ధిపై సమీక్ష, భవిష్యత్ లక్ష్యాలపై చర్చ

2లో



# నేడు కేబినెట్ భేటీ

మధ్యాహ్నం 3గంటలకు

సిఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం

పంచాయతీ ఎన్నికలపై కీలక నిర్ణయం

చర్చకు రానున్న బనకచర్ల రాజీవ్ యువవికాసం



**హైదరాబాద్: జూన్ 22 ప్రజావినికిడి,:**
రా ష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సోమవారం జరిగే మంత్రివ ర్గ సమావేశంలో కీలక నిర్ణయం తీ సుకునే అవకాశం ఉంది. గ్రామ పం చాయతీ ఎన్నికలు, జిల్లా మండల పరిషత్ ఎన్నికల్లో వేటికి ముందుగా నిర్ణయించాలనే అంశంపై స్పష్టత రా నున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 3 గంటలకుమిగతాది 2లో...



# మురుగన్ తోడుగా ముందుకు వెళ్దాం...!

ధర్మ పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడుదాము

మధురైలో మురుగ భక్తర్గళ్ మానాడు కార్యక్రమంలో

పాల్గొని ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్





2లో

'సజ్జనుడికి వచ్చే కోపం చాలా భయంకరంగా ఉంటుంది. నీతిగా, నిజాయతీగా జీవితాన్ని కొనసాగించే వారిని అమాయకులుగా భావించి దాడి చేస్తే.. ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. ధర్మం కోసం నిలబడే ప్రతి అడుగు మనల్ని విజయతీరాలకు చేరుస్తుంది' అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు.



# మోదీ నేతృత్వంలో అద్భుత ప్రగతి

ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా భారత్

ఉగ్ర పాక్‌కు క్షిపణి దాడులతో సమాధానం

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి: కిషన్ రెడ్డి

హైదరాబాద్: **జూన్ 22 ప్రజావినికిడి,:**
ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారు 11 ఏళ్లుగా నీతిమంతమైన, పారదర్శక, సమర్థ పాలన అందిస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. విదేశీ, ఐటీ, రక్షణ రంగ ఎగుమతుల్లో ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ బలమైన ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతోందని తెలిపారు. నేడు ప్రపంచ దేశాలు ఏ సమావేశం నిర్వహించినా భారత ప్రధానిగా మోదీ ముందు వరుసలో నిలబడే స్థాయికి మన దేశం ఎదిగిందని పేర్కొన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సికింద్రాబాద్‌లోనిమిగతాది 2లో...

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
సోమవారం 23 జూన్ 2025

# గ్రామా గ్రామాన కార్యకర్తలు చైతన్యంతో ముందుకు రావాలి..

**సీపీఐ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి..**
**శంషాబాద్‌లో సీపీఐ మండల నాలుగో మహాసభ కొత్త కమిటీ ఎన్నుకోలు..**
**సీపీఐ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైన..**
**మండల కార్యదర్శిగా నర్రగిరిని**
**సహాయ కార్యదర్శిగా అన్నపు ప్రభు..**



**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 22,** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్న వేళ, శంషాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మహిళా మండలి భవనంలో జరిగిన సీపీఐ మండల నాలుగో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభకు అన్నపు ప్రభు అధ్యక్షత వహించారు. మహాసభలో వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు. పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ,సీపీఐ వందేళ్లుగా దేశ ప్రజల కోసం పోరాడుతోందని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుంచే ఈ పార్టీ ప్రేరణ పొందింది. భవిష్యత్తులో భూ సమస్యలపై,గిరిజన, దళితుల హక్కుల కోసం మరింత ఉద్ధృతంగా ఉద్యమాలు చేపట్టాలి ఇండ్ల స్థలాల కోసం పెద్ద ఎత్తున భూ పోరాటాలు తప్పవని ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రజల సమస్యలు వెలికి తీసి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారుపానుగంటి పర్వతాలు (సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు)అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాల వల్లే ఈ దేశానికి రాజ్యాంగ హక్కులు వచ్చాయని బడుగు వర్గాల కోసం పోరాడే ఏకైక పార్టీగా సీపీఐ నిలిచింది. పార్టీ శతాబ్ది సందర్భంగా ప్రజల్లో చైతన్యం నింపే కార్యక్రమాలు నిర్వహించాలి" అని పేర్కొన్నారు. ఆర్. యాదగిరి (జిల్లా కార్యవర్గ సభ్యులు) వ్యాఖ్యల 'ప్రజల సమస్యలపై నిరంతర పోరాటాలే సీపీఐ లక్ష్యం మద్దతు ధరల కోసం,ఉపాధి హామీ, విద్య, ఆరోగ్య రంగాల్లో సరైన విధానాల కోసం ఉద్యమాలు కొనసాగుతాయి. ప్రతి కార్యకర్త ప్రజలలోకి వెళ్లాలి" అని పేర్కొన్నారు. నర్రగిరి (మండల కార్యదర్శి) మాట్లాడారు
"మండలంలో పార్టీని బలోపేతం చేయాలన్నదే మా లక్ష్యం. గ్రామ స్థాయిలో కమిటీలను ప్రగాఢంగా ఏర్పాటు చేసి ప్రజల సమస్యలపై నిరంతరం ఉద్యమం చేస్తాం" అన్నారు. అన్నపు ప్రభు (సహాయ కార్యదర్శి) పిలుపు పార్టీ కేవలం ఉద్యమాలకే పరిమితం కాకుండా, ప్రజల మధ్యకి వెళ్లి సామాజిక సేవలు కూడా చేయాలని యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తాం"అని వివరించారు. ఇతర నాయకులు మాట్లాడుతూ,జిలక రాజు "ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ ధోరణులపై తీవ్ర నిరసన తెలపాలి. యువత ఉద్యోగాల కోసం పోరాటానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. నరేష్ నాయక్ "ప్రతి గ్రామంలో




పార్టీ కార్యాలయాలు ఉండేలా కృషి చేస్తాం. పార్టీ శతాబ్ది వేళ, చారిత్రాత్మక కృషికి ఇది అంకురార్పణ కావాలి" అన్నారు. వెంకటేష్ "పార్టీని యువతలో ప్రాచుర్యం కలిగించాలి. విద్యారంగం,నిరుద్యోగ సమస్యలపై ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది" అన్నారు. కొత్త కమిటీ ఏర్పాటైంది. ఈ మహాసభలో 15 మందితో కూడిన సీపీఐ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నర్రగిరిని మండల కార్యదర్శిగా,అన్నపు ప్రభును సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్టు నేతలు ప్రకటించారు. అనంతరం నాయకులకు శాలువాలతో సన్మాన కార్యక్రమం జరిగింది. మహాసభ విజయవంతం చేయడంలో కార్యకర్తల కృషిని నాయకులు అభినందించారు.

# ఆపరేషన్ కగారును తక్షణమే ఆపాలి

**మావోయిస్టులతో చర్చలు జరపాలి సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీనివాసరావు**



**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 22,** ఆపరేషన్ కగారును తక్షణమే నిలిపివేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు కొనసాగించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెలపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శంషాబాద్ ఎలైట్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం నాడు జరిగిన విలేకరుల సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలులతో కలిసి ఆయన మాట్లాడారు మధ్య భారతంలో మావోయిస్టుల మీద దారుణమైన హింసాకాండ కొనసాగించడం భారీ బలగాలను మోహరించి వారిని హతమార్చాలని కుట్ర కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని ఆయన హితవు పలికారు మావోయిస్టులు కూడా ఈ దేశ పౌరులేనని వారిని ఉగ్రవాదుల మాదిరిగా చూడకుండా వారు ఒక సైదాంతిక విధానం మీద పోరాటం చేస్తున్న ఉద్యమకారులు లాగా చూడాలని ఆయన అన్నారు.
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తప్పిదం కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాల మీద నింద వేయడం సరైనది కాదని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అవినీతి కుంభకోణాలపై సమగ్ర విచారణ చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.
తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు కాన్వెంట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేసి విద్యాసంస్థలను వ్యాపార కేంద్రాలుగా మార్చడం దారుణమైన చర్యా అని ఆయన మండిపడ్డారు. విద్యను అంగట్లో సరుకులాగా మార్చిన ఈ ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలను కళాశాలలను అభివృద్ధి చేయడంలో వెనుకబాటు పడుతున్నాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల మీద ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# యోగా వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చు

**ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్,ఫాదర్ కిషోర్**





**ప్రజావినికిడి, (శంషాబాద్):** శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక శాంతికి యోగా మార్గదర్శకంగా నిలుస్తోంది," అని ఇన్ఫంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్, డైరెక్టర్ ఫాదర్ కిషోర్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం శంషాబాద్‌లోని పాఠశాల ప్రాంగణంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పీఈటీలు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ ఆసనాలు ప్రదర్శించారు. పాఠశాల అసెంబ్లీ సందర్భంగా ఫాదర్ అమల్ మాట్లాడుతూ,యోగా అనేది ఆధునిక సంప్రదాయం కాదు. ఇది సనాతన భారతీయ సంస్కృతిలో భాగమైన శాస్త్రీయ సాధన. మహర్షి పతంజలి ప్రతిపాదించిన యమ, నియమ,ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహార,ధారణ, ధ్యానం,సమాధి అనే ఎనిమిది దశల్లో యోగ సాధన సాగుతుంది. ఇది విద్యార్థుల జీవితాల్లో నైతిక విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది, అని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన యోగా పిరమిడ్ ఆకృతులు అందరి దృష్టిని ఆకర్షించాయి. వాటిని ఫాదర్ అమల్, ఫాదర్ కిషోర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఫాదర్ కిషోర్ మాట్లాడుతూ,యోగా శరీరానికి ఆరోగ్యాన్ని, మనస్సుకు ప్రశాంతతను అందించడమే కాకుండా,సమాజానికి బలాన్ని ఇచ్చే శక్తివంతమైన సాధనం. ప్రతీ విద్యార్థి రోజూ కనీసం కొన్ని నిమిషాలు యోగా చేయాలని, పీఈటీలు వారికి మార్గదర్శనం చేయాలని సూచించారు.

# యువ క్రికెటర్ సాయికిరణ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి మంచి పేరు సంపాదించాలి

**: బిఆర్ఎస్ నాయకులు సామల సందీప్ రెడ్డి**

**సాయికిరణ్ కు ఆర్థిక చేయూత అందించిన సామల సందీప్ రెడ్డి**



**ప్రజావినికిడి,(ఘట్ కేసర్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ యువ నాయకులు,అంజని టెక్నో స్కూల్ యజమాని సామల సందీప్ రెడ్డి తన దాతృత్వాన్ని ప్రదర్శించారు. అంజని టెక్నో స్కూల్ పూర్వ విద్యార్థి,హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కు ఎంపికైన సాయికిరణ్ ను అభినందించి ఆర్థికంగా చేయూత అందించారు. రిజిస్ట్రేషన్ ఫీజు కోసం అవసరమైన ముప్పయ్ వేల రూపాయలను యువ క్రికెటర్ సాయికిరణ్ కు సామల సందీప్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా సామల సందీప్ రెడ్డి మాట్లాడుతూ,యువ క్రికెటర్ సాయికిరణ్ అద్భుతమైన ప్రతిభా పాటవాలు ప్రదర్శించి తమ ఊరికిబ, రాష్టానికి,జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని సందీప్ రెడ్డి ఆకాంక్షించారు.

# సాయిగణేష్ నగర్ లో మౌళిక వసతులు కల్పనకు కృషి

**: సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి**



**ప్రజావినికిడి,(ఘట్ కేసర్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ సాయిగణేష్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్ నెంబర్ మూడు లో కాలనీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ పైప్ లైన్లు, మంచినీరు,రోడ్లు,లైట్లు తదితర సమస్యల పరిష్కారంచాలని కాలనీవాసులు శ్రీకాంత్ రెడ్డి కి విన్నవించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్లాస్టిక్ చైర్ పరిశ్రమలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం..

**పరిశ్రమలో ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రాణ నష్టం..**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలార్ దేవ్ పల్లి పోలీసులు..**






**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గంమైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శాస్త్రి పురం కాలనీలో ప్లాస్టిక్ చైర్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. మంటలను గమనించిన స్థానికులు పోలీసులకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైరింగ్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు పరిశ్రమలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో నిలిచిపోయిన బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానం..




**ప్రజావినికిడి, (శంషాబాద్):** శంషాబాద్ విమానాశ్రయంలో బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానం నిలిచిపోయిందని శంషాబాద్ ఎయిర్పోర్ట్ అధికారులు తెలిపారు. శంషాబాద్ నుండి లండన్ వెళ్లాల్సిన బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానం ఇరాన్ గగనతలన్నీ మూసివేయడంతో నిలిచిపోయిన బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానం ఇజ్రాయిల్ ఇరాన్ యుద్ధం కారణంగా అనుమతులు రాలేదంటున్న ఎయిర్ లైన్స్ అధికారులు రెండు గంటలుగా శంషాబాద్ ఎయిర్పోర్టులో రన్ వే పైననే నిలిచిపోయిన బ్రిటిష్ ఎయిర్ లైన్స్ విమానం,రెండు గంటలుగా విమానంలోనే ప్రయాణికులు ఉండిపోయిరు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# విద్యార్థులకు క్రమ-శిక్షణ, విద్యతోపాటు యోగా కూడా అవసరం

## శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం..

### యోగాసనాలతో అలరించిన చిన్నారులు.. శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత..





**ప్రజావినికిడి, (శంషాబాద్):జూన్ 22,**
విద్యార్థులకు క్రమశిక్షణ, విద్యతోపాటు యోగా కూడా అవసరం అని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోగల శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో శ్రీ వివేకానంద యోగ సేవాసమితిలో యోగా గురువైన శ్రీ భద్రయ్య, వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం ఏర్పాటు చేసిన పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరైన యోగ గురువు విద్యార్థుల చేత యోగాసనాలు చేయించారు, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపర్ సుజాత సెబాస్టియన్,యోగ గురువులు భద్రయ్య వెంకటేశ్వర్ ఇద్దరు అనుభవజ్ఞులైన యోగా మాస్టర్ల చేత విద్యార్థులకు యోగా విన్యాసాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల చేత యోగా ఆసనాలు చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి యోగాసనాలు వేశారు. వివిధ భంగిమలతో యోగాసనాలు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా యోగా గురువు భద్రయ్య,వెంకటేశ్వర్ మాట్లాడుతూ,యోగా అనేది ప్రతి ఒక్కరూ తప్పని సరిగా చేయాలని విదార్థుల మేధస్సును పెంచేందుకు ఆయుధం యోగా అనీ తెలియచేసారు. ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ, విద్యార్థులకు క్రమశిక్షణ, విద్యతోపాటు యోగా కూడా అవసరమని యోగా అనేది ఆరోగ్యానికి అమ్మపాల వంటిదని విద్యార్థులందరికీ 11వ ప్రపంచ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నేటి ఆధునిక ప్రపంచంలో మానవుడు అనేక ఒత్తిళ్లతో సతమతమవుతున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఒత్తిడి కారణంగా మానసిక ప్రశాంతత లేకపోవడంతో రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ అనునిత్యం యోగ చేయాలని ప్రిన్సిపాల్ సుజాత సూచించారు. మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే యోగ. ఒక్కటే మార్గమని ఆమె అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ప్రతిరోజూ యోగా చేయాలని, అప్పుడే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆమె దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా యోగ విన్యాసాలతో ఆకట్టుకున్న పలువురు విద్యార్థులను ప్రిన్సిపల్ చైతన్య పరచడంలో యోగా గురువు భద్రయ్య. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ సిబ్బంది వారిని అభినందన ఘనంగా సన్మానించరు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సుజాత సెబాస్టియన్,డీన్ శ్రీరామ్,ప్రైమరీ ఇన్చార్జి శ్రావణి,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ కాజల్,ఉపాధ్యాయ బృందం సిబ్బంది విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.



# నిత్యం యోగ చేయండి ఆరోగ్యాన్ని పెంపొందించుకోండి..

### షాద్ నగర్ ఎంపీడీవో ఆఫీస్ లో యోగా దినోత్సవాం

ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ పట్టణ యోగా గురువైన పానుగంటి శశిధర్ ని ఎంపీడీవో సెంటర్ యోగ గురువైన రామచంద్రయ్య నిఅలాగే షాద్ నగర్ లోని యోగ గురువులను ఘనంగా సన్మానించి అమృతఆహారాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి,చెంది తిరుపతి రెడ్డి, మల్చలం మురళి,ప్రవీణ్ , పలబట్ల శివకుమార్ , అశోక్,గంధం ఆనంద్ , స్వాతి శివ, చందు,ఆంజనేయులు గౌడ్,మల్లేష్,డాక్టర్ బుచ్చయ్య,దిడ్డి గోపాల్ నారాయణ,వార్డ్ కౌన్సిలర్ ప్రతాపరెడ్డి,రఘునందన్ రెడ్డి,శుక్లవర్ధన్, జనార్ధన్,మొత్తం 80 మంది యోగ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ అమలుపరచాలి..

### బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ వెల్లడి..

**షాబాద్ మండలం బీసీ సేన ఉపాధ్యక్షులు మేకల బాలరాజ్ ఆధ్వర్యంలో చందనవెల్లి గ్రామంలో బీసీ సేన నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..**

**గ్రామ అధ్యక్షుడిగా చాకలి శ్రీశైలం ఉపాధ్యక్షులుగా గడీల మహిపాల్ ప్రధాన కార్యదర్శిగా కావలి మల్లేష్..**

**యువజన కమిటీ అధ్యక్షులుగా చిప్పలపల్లి శ్రీశైలం ఉపాధ్యక్షులుగా గుడాల శివ ల నియామకం..**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్..**





**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**
జిల్లాలోని షాబాద్ మండలం చందనవెల్లి గ్రామంలో బిసి సేన గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ పాల్గొన్నారు కమిటీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బీసీలు సామాజికంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివృద్ధి సాధించాలంటే గ్రామస్థాయి నుంచి బీసీల ఐక్యమత్యం చాలా అవసరం ఉన్న ప్రపంచ జనాభాలో 60 నుంచి 70 వరకు బీసీలు ఉన్నప్పటికీ రాజ్యాధికారానికి దూరంగా బీసీలు ఉన్నారు ఆధిపత్య పోరువాలనే బీసీ లు అన్ని రంగాలలో వెనుకబడుతున్నారు అందుకే బీసీలకు అండగా ఆర్ కృష్ణ అన్న ఆధ్వర్యంలో బర్క కృష్ణన్న నేపథ్యంలో గ్రామస్థాయి నుంచి బీసీలను బలోపేతం చేస్తున్నామన్నారు అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ను అమలు చేసి ఎన్నికలు జరిపాలన్నారు లేని పక్షంలో బీసీ సేన ఉద్యమిస్తుందని అన్నారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల వెంకటేష్ షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి కార్యదర్శి చంద్రశేఖర్ నందిగామ మండల ఉపాధ్యక్షులు నర్సింలు బిసి సేన మండల అధ్యక్షులు దయాకర్ చారి ప్రధాన కార్యదర్శి గోపాల్ గ్రామ పెద్దలు స్వామి మాజీ సర్పంచ్ బోకుల లింగం పెదవేడు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ బీసీ సేన నాయకులు రాఘవాచారి పి మల్లేష్ వెంకటేష్ వడ్ల మల్లేష్ గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలను వాడవాడల నిర్వహించండి.

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య..




**ప్రజావినికిడి, (శంషాబాద్):**భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శంషాబాద్ మండలంలో అన్ని గ్రామాలలో నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారుఆదివారం నాడు శంషాబాద్ పట్టణంలోని మహిళా మండలి భవన్ లో జరిగిన సిపిఐ శంషాబాద్ మండలం నాలుగోవ మహాసభ లో ఆయన పాల్గొని మాట్లాడారుఈ మహాసభ అన్యపు ప్రభు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ,సిపిఐ 100 సంవత్సరాలు ఈ దేశంలో ప్రజల తరఫున పోరాడుతున్న ఏకైక పార్టీ అని ఆయన అన్నారు ఎన్నో త్యాగాలు ఎన్నో బలిదానాలు ఈ దేశం కోసం తెలుగు నేల కోసం అర్పించిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీని ఆయన కొనియాడారుతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ విప్లవ పోరాటాలు నిర్వహిస్తున్నదని రాబోయే కాలంలో ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహిస్తామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి జిలక రాజు నరేష్ నాయక్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారునూతన కమిటీ ఎన్నికసిపిఐ శంషాబాద్ మండల నూతన కమిటీ 15 మందితో ఏర్పడిందిమండల కార్యదర్శిగా నర్రగిరి సహాయ కార్యదర్శిగా అన్యపు ప్రభు ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక అయిందని తెలిపారు.

# నియోజకవర్గ అభివృద్దే నా ప్రధాన లక్ష్యం..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### వచ్చే 3ఏళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటా..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 7వ వార్డు ఈశ్వర్ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులతో పార్క్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. అనంతరం కాలనీ వాసులు ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి గురించి తెలుసు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, వార్డు ఇంచార్జి కొప్పునూరి ప్రవణ్, నేతలు అగ్గనూర్ బస్వ%శీ%,చెంది తిరుపతి రెడ్డి ,రఘు నాయక్, ఇబ్రహీం,అందే మోహన్ ముదిరాజ్, కరుణాకర్,గంగమోని సత్తయ్య,రాజేష్ గౌడ్,కాలనీ వాసులు,సీనియర్ జర్నలిస్ట్ మోహన్ రెడ్డి, వెంకటేష్,రమేష్ బండారి,అదెట్ల రాజు, మంచిరేవుల సాయికృష్ణ, అశోక్,నెహ్రూ నాయక్, మాధవులు యాదవ్, అర్జున్ లక్మన్,మంగ మధు,నీరటి వాసు,తదితరులు పాల్గొన్నారు.

# సమస్య మీది పరిష్కార మార్గం నాది..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. -7వవార్డులోని పలు కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటన..

### తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నపం చేసుకున్న మహిళలు.. - వార్డులో అంగన్వాడి,రేషన్ దుకాణం ఏర్పాటుకు హామీ.



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సమస్య మీది పరిష్కార మార్గం నాది అనే దిశగా ఎమ్మెల్యే శంకర్ ప్రజల్లో ఒక్కడిగా మమేకమై వారి సమస్యలను అడిగి మరి తెలుసుకుంటున్నారు. వారికి పరిష్కార మార్గం చూపెడుతూ ఆదివారం షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులోని పలు కాలనీలో ఎమ్మెల్యే ప్రజల ఇంటి వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో ఆదివారం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి, కాంటెస్ట్ కౌన్సిలర్ కొప్పునూరు ప్రవీణ్ కుమార్,కాలనీ పెద్దల అభీష్టం మేరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈశ్వర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ తదితర కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు, మహిళలు కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలు,తమ అవసరాలను ఎమ్మెల్యేకు వివరించారు. వార్డు ప్రజలు ప్రధానంగా అంగన్వాడి కేంద్రం, రేషన్ దుకాణం ఏర్పాటు చేసేలా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అంగన్వాడి కేంద్రం, నూతన రేషన్ దుకాణ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా చాలామందికి రేషన్ కార్డులు లేవని ఎమ్మెల్యే దృష్టికి తెవడంతో వెంటనే ఎమ్మార్వో తో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. మరో మహిళ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను అడగడంతో వెంటనే సంబంధిత అధికారులకు తెలిపారు. ఎమ్మెల్యే కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పలువురు మహిళలు, కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అదే వార్డులో ఉన్న సీనియర్ జర్నలిస్టు మోహన్ రెడ్డి పిలుపుమేరకు వారి ఇంటికి తేనేటి విందుకు వెళ్లి ఆదర్శ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు అగనూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, బస్వం,ఎండి ఇబ్రహీం, చెన్నయ్య,యువ నాయకుడు అందే మోహన్,మంచిరేవుల అశోక్,కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిటిడి బోర్డు మెంబర్ సదాశివ రావు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ప్రసిద్ధి గాంచిన ఫరూఖ్ నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిటిడి బోర్డు మెంబర్ సదాశివ రావు ఆలయ అర్చకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రముఖ న్యాయవాది మోముల బసప్ప,వీరశైవ సమాజం గౌరవ అధ్యక్షుడు అగ్గనూర్ బసవేశ్వర్,ప్రముఖ వ్యాపారవేత దండు వాసు మాజీ కో అప్షన్ మెంబర్ వోగ్గు కిషోర్, జాంగారి రవి మార్గం రాజేష్,రాంభూపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గోవుల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి..

### శివశక్తి ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ యజమాని పవన్ కుమావత్ శ్రీకృష్ణ గోశాలకు ఒక లారీ లోడు కుట్టి దానం..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటీ పరిధిలోని చౌడమ్మ గుట్ట శ్రీకృష్ణగోశాలకు గోవుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పట్టణానికి చెందిన శివశక్తి ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాప్ యజమాని పవన్ కుమావత్ అన్నారు. ఆదివారం సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీకృష్ణ గోశాలలోని గోవులకు ఆయన ఒక లోడ్ కుట్టి పశుదాన పంపిణీ చేశారు. 90 వేల విలువగల 7.5 టన్నుల కుట్టిని పశువులకు అందజేశారు. ఈ సందర్భంగా పశువులకు కుట్టి దానం చేసిన పవన్ కుమావాత్ కి దేవాలయ కమిటీ తరఫున మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## కాచరాజు జయప్రకాష్ వర్ధంతి సభ



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జూన్ 22,** తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంఘ ఉపాధ్యక్షులు కాచరాజు జయప్రకాష్ రెండవ వర్ధంతి సభ భువనగిరిలో కాచరాజు మినీ హాల్లో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకవరం రమేష్ దానం రామేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాచ రాజు వివిధ సంఘాల కార్యక్రమంలో నిర్వహించిన పాత్రను అనేక పర్యాయాలు ఆయన నిర్వహించిన సమావేశాలను వివరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పోచంపల్లి రమణారావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల విశ్వేశ్వరరావు,బిజెపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్ కృష్ణమూర్తి,రామ్మూర్తి, కడారి వెంకటేష్,దానం రామేశ్వరరావు, అమిద ముత్తిరెడ్డి, మధు,భాస్కర్ రావు , ఎన్ వి డి నాగేశ్వరరావు సకిలం సురేందర్రావు,శ్రీకాంత సిహెచ్ రామ్మోహన్ రావు,వారి కుటుంబ సభ్యులు పాల్గొని నివాళులర్పించారు. కాచరాజు జయప్రకాష్ బ్రాహ్మణ సంఘానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు.

## ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిసిపిఆర్ ఓమల్లూర్ ఐఎఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మేతరి రోజారాణి..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సి పి ఆర్ ఓ జి. మల్లూర్ ఐఎఎస్ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను ఇచ్చిఅభినందించిన రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా రాష్ట్ర మహిళా విభాగం ఇంచార్జ్ మేతరి రోజారాణి తదానంతరంమల్లూర్ ఐఎఎస్ తో మాట్లాడుతూ,రాష్ట్రంలో దళిత గిరిజన బలహీన వర్గాలకు చెందిన మహిళల సమస్యలు, సంక్షేమం,అభివృద్ధి తదితర అంశాలపై చర్చించడం జరిగింది. మల్లూర్ సానుకూలంగా స్పందించి వారి సమస్యలు వీలైనంత త్వరలో తీరుస్తామని ఆయన అన్నారు.



# తెలంగాణలో బిజెపి బలోపేతంలో ఈటెల రాజేందర్ సేవలు తోడ్పడ్డాయి..

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..
### బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ఈటల.. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..
### ఈటెల రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అందే బాబయ్య..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన శ్రీ ఈటల రాజేందర్ మల్కాజిగిరి ఎంపీ గా ఒక్క సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భముగా ఇంపీరియల్ గార్డెన్ లో నిర్వహించిన ఆశీర్వాద సభలో పాల్గొని మర్యాదపూర్వకంగా కలసి ఈటల రాజేందర్ కు జి. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రివర్యులు రాష్ట్ర అధ్యక్షులు తో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందే బాబయ్య పాల్గొని,శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు యువమోర్చ రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ,ముకుంద తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ఈటల రాజేందర్ నిత్యం పేద ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించే నాయకులని అన్నారు.
వారితో వ్యక్తి గతంగా తెలంగాణ ఉద్యమ సమయం నుండి నాకు అనుబంధం కొనసాగుతూ వచ్చిందని అన్నారు. అదేవిదంగా నేను 2011 ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో కూడా నాకు మద్దతుగా నిలిచినటువంటి నాయకులని,అదేవిదంగా ఈటెల రాజేందర్ బిజెపి చేరిన తరువాత కూడా వారితో ఉన్న



అనుబంధాన్ని గుర్తుచేసారు. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గానికి ఎంపీ అయి,నిత్యం పార్లమెంట్ సభ్యులకే కాకుండా తెలంగాణ లో ఉన్నటువంటి పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ విస్తరణ కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈటల సేవలు తెలంగాణ లో భారతీయ జనతా పార్టీ ని బలోపేతం చేయడం లో ఉపయోగపడ్డాయాని అన్నారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ,తెలంగాణ లో బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం పని చేసే నాయకులని అన్నారు. అదేవిదంగా వారితో నాకు రాజకీయాలలో అత్యంత ఆత్మీయమైన అనుబంధం ఉందని తెలియజేసారు. తెలంగాణ ఉద్యమం సమయం నుండి కూడా ఈటెల నిబద్దతతో పని చేసారని,కెసిఆర్ వారిని అత్యంత దారుణంగా అవమానించి పార్టీ లో విడగొట్టిన సమయంలో వారి వెంట నిలబడ్డటువంటి ముఖ్యులలో నేను కూడా ఒకరిని అని తెలియజేసారు. వారి నాయకత్వం లో తెలంగాణ లో పార్టీ విస్తరిస్తుందని,వారి నాయకత్వం లో పార్టీ బలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీ లు,ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీ లు,మాజీ ఎమ్మెల్యే,ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సరూర్ నగర్ బొడ్రాయి 3వ వార్షకోత్సవం లో పాల్గొన్న

### మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్.. టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
బోయిని మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో సరూర్ నగర్ గ్రామ బొడ్రాయి పండుగ 3 వ వార్షకోత్సవం లో మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తో కలిసి పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ సందర్భగా అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది అని ఆయన అన్నారు. ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ,
బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవము అనేది మహాలక్ష్మి అంశ అని, బొడ్రాయి అనేది దేవతలకు ప్రతినిధి అని అన్నారు. ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలందరికీ అవగాహణ కల్పించడం కోసమే ఈ పండుగను చేస్తారని, ప్రతీ ఒక్కరు తమ మత ఆచారాలకు అనుగుణంగా దైవ చింతనను కలిగి ఉండడం వలన మానసిన ప్రశాంతత చేకూరుతుంది. ఊరిలోని వారంతా కలిసి ఐకమత్యంగా ఉండాలని ఊరు బాగు కోసం ప్రతీ ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనుక ఉన్న ప్రధాన ఆంతర్యం అని ఆయన అన్నారు. గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో పాడి పంటలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో అశ్విని కుమార్, శంకర్ యాదవ్,వెంకటేష్, నరేష్,రిష్ ,గ్రామ పెద్దలు యువత మహిళ సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా పాట,, తేనె రుచుల పూదోట..

- అద్భుతమైన గళంతో ఐదు భాషలలో పాటల పల్లకి..
- ఎలివేట్స్ అన్ లిమిటెడ్ ఎంటర్టైన్మెంట్,
- యూపీ మెలోడీ సంస్థల ఆధ్వర్యంలో సంగీత కార్యక్రమం..
- క్రౌన్డ్ గ్లోబల్ మెలోడీ స్టార్ గా సోనియాకు బిరుదు ప్రధానం..
- సోనియాతో కలిసి పాట పాడిన షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీ..
- ఆద్యంతం ఆసక్తిగా సంగీత విభావరి..
- కార్యక్రమాన్ని వ్యాఖ్యాతగా ప్రతిఘటించిన హరీష్ శర్మ..






**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
పాట హృదయాన్ని మురిపింప చేస్తుంది.. పాట ప్రతి ఒక్కరిని పరవశంలో ముంచెత్తుతోంది.. ఒత్తిడిని జయించే శక్తి.. బాధలను మరిపించే యుక్తి ఒక్క పాటకు మాత్రమే ఉంది.. అలాంటి పాటలతో భారతావనిలో ఐదు భాషలను అలవోకగా ఆలపిస్తూ.. విదేశీయులను సైతం తన అభిమానులుగా చేసుకొని పాటల పల్లకిలో ఊరేగుతున్న ఆస్ట్రేలియాకు చెందిన "సోనియా సాలిగ్రామ్" రాజధాని హైదరాబాద్ లో ఓ కార్యక్రమం ద్వారా సంగీత ప్రియులను ఉర్రూతలూగించింది. ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన ఈ కార్యక్రమానికి హైదరాబాదులోని హిమాయత్ నగర్ లోని ఏఏఏ ఆడిటోరియం వేదికగా మారింది. రాజధానికి చెందిన ఎలివేట్స్ అన్ లిమిటెడ్ ఎంటర్టైన్మెంట్స్,యూపీ మెలోడీ మ్యూజికల్ ఎంటర్టైన్మెంట్ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోనియా సాలిగ్రామ్ ఇండియాకు వచ్చారు. అత్యంత అరుదైన ఆసక్తికరమైన ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా షాద్ నగర్ కు చెందిన కవి రచయిత గాయకుడువిహరీష్ శర్మ వ్యవహరించారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజా పాషా (కేపి) హాజరయ్యారు.

### ఇదీ ఘనత..

ప్రఖ్యాత గాయకురాలు సోనియా సాలిగ్రామ్ గురించి చెప్పాలంటే ఆమె దేశవ్యాప్తంగా స్మూల్ (smule) లో పాటలు పాడుతూ ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా 3.50 లక్షల పాటలు పాడి రికార్డు చేశారు. ఈమె భారతీయ భాషలకు సంబంధించి హిందీ, తమిళం,కన్నడం, మలయాళం,తెలుగు భాషల్లో పాటలు పాడి అలరిస్తుంటారు. లక్షలాది మంది అభిమానులను తన గాత్రానికి బందీ చేసిన సోనియా ఇండియాకు రావడంతో వివిధ రాష్ట్రాలకు చెందిన ఆమె అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఇండియాలోని ముంబై, బెంగాల్,ఒరిస్సా, బీదర్,బీహార్,ఢిల్లీ, తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గాయక అభిమానులు హాజరు కావడం విశేషం.

### మధుర గాయనితో కెపి..

మధుర గాయనిగా పేరు తెచ్చుకొని ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్న సోనియా సాలిగ్రామ్ తో ఓ పాట పాడే అవకాశం షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీకి దక్కింది. ఆమెతో కలిసి పాట పాడిన కేపీ ప్రేక్షకులను అలరించారు. అదేవిధంగా ఆయన ప్రత్యేకంగా మరో గీతాన్ని కూడా ఆలపించడం విశేషం. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు నిరంతరంగా సాగిన ఈ కార్యక్రమం నూటికి నూరు శాతం సంగీత ప్రియులను అలరించడం విశేషం. ఇక ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ గాయని సురేఖ మూర్తి,మరో గాయని విజయలక్ష్మి, ఈల గాన కోకిలగా పేరుపొందిన రోజా మధిర,వైయస్ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎలివేట్,యూబీ సంస్థలకు చెందిన ఎమ్మెస్ఎన్ రావు, బాంధవి దంపతులు, ఉదయ భాస్కర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇజ్రాయెల్,అమెరికా విరుచుకు పడుతున్న వేళ..

# ఇరాన్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్!

**ఢిల్లీ:** ఇరాన్‌పై ఇజ్రాయెల్,అమెరికా దాడులకు తెగబడుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇరు దేశాలు శాంతి నెలకొల్పేలా చర్చలు జరపాలంటూ భారత ప్రధాని మోదీ ఇరాన్ అధ్యక్షుడితో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈమేరకు ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో 'ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో నేను మాట్లాడాను. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా జరుపుతున్న దాడుల గురించి చర్చించాం. ఈ దాడులపై ఆందోళన వ్యక్తం చేశాం. ప్రాంతీయంగా శాంతి, భద్రత, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించడానికి, తక్షణ ఉద్రిక్తతలను తగ్గించడం, శాంతి చర్చలు జరపాలని చెప్పినట్లు ' పేర్కొన్నారు. సుదీర్ఘకాలం నుంచి ఇరాన్‌తో పాటు ఇరాన్ మద్దతిస్తున్న హమాస్, హెజ్‌బొల్లా వంటి మిలిటెంట్లు గ్రూపులు ఇజ్రాయెల్‌పై దాడులకు తెగబడుతున్నాయి. ఈ దాడులు తన భద్రతకు ముప్పుగా భావిస్తోంది. అందుకే ఇజ్రాయెల్ హమాస్, హెజ్‌బొల్లాతో పాటు ఇరాన్‌పై దాడుల్ని తీవ్రతరం చేసింది.

**ఇరాన్‌పై అమెరికా ఎందుకు దాడులు చేస్తోంది?**

ఈ ఇరు దేశాల యుద్ధంలో ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలతో అమెరికా సైన్యం శనివారం (జూన్ 21, 2025న) ఇరాన్‌లోని మూడు ప్రధాన అణు కేంద్రాలపై వైమానిక దాడులు చేసింది. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్ అనే అణు కేంద్రాలపై %దీ%-2 స్పిరిట్ బాంబర్లతో భారీ బాంబుల వర్షం కురిపించింది. ట్రంప్ సైతం ఈ దాడి విజయవంతమైందని పేర్కొన్నారు. ఈ దాడి ద్వారా అమెరికా అధికారికంగా యుద్ధంలోకి దిగినట్టయింది. ఇరాన్ అణు ఆయుధాలు తయారు చేయకుండా అడ్డుకోవడమే ప్రధాన ఉద్దేశమని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ చర్యపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇది యుద్ధాన్ని మరింత పెంచుతుందా లేక శాంతికి దారి తీస్తుందా అన్నది



ప్రశ్నార్థకంగా మారింది. ఇది మూడో ప్రపంచ యుద్ధానికి నాంది కావొచ్చని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధానికి కారణం**

ఇరాన్ ప్రధానంగా హమాస్ (పాలస్తీనా), హెజ్బొల్లా (లెబనాన్) వంటి మిలిటెంట్ గ్రూపులకు ఆర్థిక సహాయం, ఆయుధాలు, శిక్షణ అందిస్తోంది. ఈ శిక్షణను ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)లోని ఖుద్స్ ఫోర్స్ అనే విభాగం నిర్వహిస్తోంది. హమాస్: ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7,2023న జరిగిన దాడికి ముందు, హమాస్ మిలిటెంట్లు ఇరాన్‌లో శిక్షణ పొందినట్లు ఇజ్రాయెల్ ఆరోపించింది. వీరికి డబ్బు,ఆయుధాలు,సాంకేతిక సహాయం కూడా అందించినట్లు ఆరోపించింది.

హెజ్ బొల్లా: ఇది లెబనాన్‌లో ఉన్న షియా మిలిటెంట్ గ్రూప్. దీనికి ఇరాన్ మద్దతు ఇస్తుంది. హెజ్ బొల్లాకు ఆయుధాలు, శిక్షణతో పాటు వ్యూహాత్మక సలహాలు సూచనలు ఇస్తోంది. అందకు హెజ్‌బొల్లా, హమాస్‌తో పాటు ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల్ని తీవ్రతరం చేసింది. హెజ్‌బొల్లా,హమాస్ గ్రూపుల్ని నిర్వీర్యం చేసింది. ఆ రెండు గ్రూపులకు కీలకంగా వ్యవహరిస్తున్న టాప్ కమాండర్లను హతమార్చింది. ఇప్పుడు ఇరాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది.

# ఇరాన్ అన్నంత పని చేసింది..

**టెహ్రాన్:** గత కొన్ని రోజులు హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామంటూ చెబుతూ వస్తున్న ఇరాన్.. అన్నంత పని చేసింది. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు తాజాగా స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేతకు ఆ దేశ పార్లమెంట్ ఆమోద ముద్ర వేయడంతో ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది. అమెరికా దాడుల తర్వాత ఓపిక నశించిన ఇరాన్ ఇక హోర్ముజ్ జలసంధి మూసివేతే లక్ష్యంగా పావులు కదిపింది. దీనికనుగుణంగా పార్లమెంట్ ద్వారా ఆమోద ముద్ర వేయించుకున్న ఇరాన్.. ప్రపంచ దేశాలకు ఎంతో కీలకమైన ఆ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే అవకాశముంది. అయితే, ఇరాన్ నిర్ణయం ప్రపంచ ముడి చమురు ధరలలో పెరుగుదలకు దారితీయనుంది.

భారత్‌పై చమురు దిగుమతుల ప్రభావం

హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేస్తున్నట్లు ప్రకటించిన



తరుణంలో చమురు, గ్యాస్ దిగుమతులపై ఆధారపడ్డ భారత్ లాంటి దేశాలపై అత్యంత ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రతి రోజు హర్మూజ్ జలసంధి ద్వారా భారత్‌కు చేరే ముడిచమురే సుమారు 15 లక్షల బ్యారెళ్లు మరి!. ఈ రవాణ ఆగిపోయిందంటే.. రోజుకు 10 నుంచి 12 కోట్ల లీటర్ల పెట్రోలు ఉత్పత్తి కాదన్నమాట. కొంచెం అటు ఇటుగా ఇది మన రోజువారీ వినియోగానికి సమానం. చమురు రవాణా నిలిచిపోవడం వల్ల డీజిల్‌తోపాటు అనేక ఇతర పదార్థాల ఉత్పత్తి కూడా నిలిచిపోతుంది. ఈ కొరతను ఎదుర్కొనేందుకు దేశాలు పోటాపోటీగా చమురు కొనుగోళ్లు మొదలుపెడతాయి. తద్వారా డిమాండ్ పెరిగి ఎక్కువ డాలర్లు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. దీంతో రూపాయి విలువ పడిపోతుంది. వస్తువుల ధరలు పెరుగుతాయి. ద్రవ్యోల్బణమూ అదుపులో ఉండదు. అయితే భారత్ ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టింది. అమెరికా, రష్యాల నుంచి చమురు నిల్వలు దిగుమతి పెంచేందుకు భారత్ అడుగులు వేస్తోంది. ఏది ఏమైనా ఇరాన్ నిర్ణయంతో ప్రపంచ దేశాలు చమురు కోసం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనే అవకాశాలే ఎక్కువ.

## శాంతి నెలకొని ఒక దశాబ్దం..

# సమైక్యతా సమయం

కొలంబియా రాజధాని బొగొటాలోని ప్రఖ్యాత శాంటా మారియా ప్లాజాలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేలాది యోగ సాధకులు, ఔత్సాహికులు పాల్గొన్న ఈ వేడుకకు ప్రపంచ ప్రఖ్యాత యోగా గురువు ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ స్వయంగా హాజరయ్యారు. సరిగ్గా ఒక దశాబ్దం కిందట కొలంబియా ప్రభుత్వం, తీవ్రవాద ఫార్క్ గెరిల్లా సంఘాలు శాంతి ఒప్పందం చేసుకోవటంలో గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ అత్యంత కీలక పాత్ర పోషించిన విషయం విదితమే. ఆ విధంగా దశాబ్దాలపాటు కొనసాగిన తీవ్రవాద సాయుధ సంఘర్షణకు స్వస్తి చెప్పి పది సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ సంవత్సరపు యోగా దినోత్సవ వేడుకలు ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇది కొలంబియాలో శాంతి దశాబ్దానికి గుర్తుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రసంగించిన గురుదేవ్, యోగాను కేవలం శారీరక వ్యాయామంగా మాత్రమే అనుకోవద్దని, అది మన మానసిక స్థితిని సైతం మార్చగలదని గుర్తు చేశారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిన యోగా దినోత్సవపు కార్యాచరణను రూపొందించటం గురించి మాట్లాడుతూ, మొట్టమొదటి కామన్ యోగా ప్రోటోకాల్ ను రూపొందించిన కమిటీకి తానుఅధ్యక్షత వహించిన జ్ఞాపకాలను పంచుకున్నారు. "ప్రపంచ జనాభాలో మూడు వంతులకు పైగా ప్రజలు ఈ ప్రోటోకాల్‌ను అనుసరిస్తుండటం నాకు చాలా ఆనందంగా ఉంది. అయితే మానసిక ఆరోగ్య రంగంలో మన పని ఇక్కడితో ఆగదు. ఇది వాస్తవానికి ఆరంభం మాత్రమే." అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొగోటా కల్చరల్ సెక్రటేరియట్‌కి చెందిన ఆబ్జర్వేటరీ ఆఫ్ కల్చర్ అండ్ కల్చరల్ నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ, "గత కొన్ని వారాలుగా దేశంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొని ఉంది, ఆ ఉద్రిక్తతలను చల్లార్చి, సమతుల్యం తీసుకురావడానికి, బొగోటా దేశ ప్రజలందరికీ ఒక సానుకూల సందేశాన్ని ఇచ్చేందుకు



ఈనాడు సరైన సమయం వచ్చింది." అని వ్యాఖ్యానించారు. 2015వ సంవత్సరంలో, కొలంబియాలో శాంతిస్థాపన ఇక అసాధ్యమని చాలామంది అనుకున్న సమయంలో దానిని గురుదేవ్ సాధించారు. దాదాపు 50 సంవత్సరాల పాటు ఫార్క్ (%ఖీూ=జ%) తిరుగుబాటుదారులు, కొలంబియా ప్రభుత్వం మధ్య జరిగిన ఉద్రిక్తతలు, ఘర్షణలు కొనసాగాయి. అనేక శాంతి ఒప్పందాలు విఫలమై, అవిశ్వాసపు అగాధం ఇరువర్గాలలో నెలకొన్న ఆ తరుణంలో గురుదేవ్ ఫార్క్ కమాండర్లతో మూడు రోజుల మధ్యవర్తిత్వ చర్చలు నిర్వహించారు. అహింసను ఆయుధంగా స్వీకరించమని, దేశ భవిష్యత్తు కోసం విస్తృత దృక్పథంతో చర్చలను అంగీకరించమని వారిని కోరారు. ఆయన చొరవతో సంక్షోభానికి పరిష్కారం లభించింది. ఒక సంవత్సరం పాటు సంపూర్ణ కాల్పుల విరమణ ను ఫార్క్ ప్రకటించింది ు అభూతపూర్వమైన ఈ చర్య తరువాతి శాంతి ఒప్పందానికి మార్గాన్ని సిద్ధం చేసింది. పది సంవత్సరాల తరువాత, ఈరోజున గురుదేవ్ మళ్లీ కొలంబియాను సందర్శించారు. కేవలం దశాబ్ది ఉత్సవాన్ని జరుపుకోవడానికి మాత్రమే కాక, మరింత శాంతియుతంగా, ఐక్యతతో కూడిన దక్షిణ అమెరికాను సాధించే దిశగా వారు తమ దృష్టిని సారించారు. బొగోటా, మెడెలిన్, కార్టాజెనా వంటి నగరాల్లో, ఆయన కొలంబియా పార్లమెంట్ సభ్యులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలను కలుసుకుని, వారికి ధ్యానపు లోతైన అనుభూతిని పరిచయం చేశారు. కొలంబియా పార్లమెంట్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ గురుదేవ్, "కష్టాలనుండి విముక్తమైన ప్రపంచం, మరింత ప్రేమభరితమైన, ఆనందంగా, శాంతితో నిండిన ప్రపంచం అనేది ఇది ఊహా ప్రపంచంలా అనిపించవచ్చు. అది ఒక కలగానే ప్రారంభమవుతుంది. మనం ఈ కలను కనటం ప్రారంభిస్తే, దాన్ని తప్పక నిజం చేయగలమని నేను నమ్ముతున్నాను." అని అన్నారు. అంతకు ముందు జూన్ 20వ తేదీన, సమాజ నిర్మాణంలో గురుదేవ్ చూపిన శ్రద్ధ, నిబద్ధత, ఇంకా స్ఫూర్తివంతమైన, నిరంతర సేవలకు గుర్తింపుగా కార్టాజెనా దే ఇండియాస్ నగర మేయర్ డుమెక్ టుర్‌బే పాజ్ శ్రీశ్రీ ని లిబొలీవార్ గవర్నరేట్ మెడల్ తో సత్కరించి, ప్రపంచంలో శాంతి, ఆనందాలను ప్రోత్సహించడంలో గురుదేవుల పాత్రను శ్లాఘించారు. 2016లో న్యూఢిల్లీలో జరిగిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ వరల్డ్ కల్చర్ ఫెస్టివల్‌కు హాజరైన చిత్రదర్శకురాలు మరియు ఫోటోగ్రాఫర్ లికా గవీష్ తన అనుభవాన్ని పంచుకుంటూ, "నా భాగస్వామి ఒక కేమెరామన్‌గా ఘర్షణ ప్రాంతాల్లో పనిచేశాడు. అక్కడి పరిస్థితులు ఎంత కఠినంగా ఉంటాయో నాకు బాగా తెలుసు. అటువంటి ప్రాంతానికి శాంతిని తీసుకురావడంలో గురుదేవ్ పాత్ర పోషించారన్న విషయం నన్ను బాగా కదిలించింది. ప్రపంచం ఆయనకు ఎంతో ఋణపడి ఉంటుంది." అని ఉద్వేగ భరితంగా గుర్తుచేసుకున్నారు.

### 'వర్షాకాలంలోనూ ఏరివేస్తాం'



**ఇంటర్నెట్ డెస్క్:** వర్షాకాలంలోనూ మావోయిస్టు ఏరివేత ఆపరేషన్లు కొనసాగిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయుధాలు వీడి, అభివృద్ధి పథంలో కలిసి రావాలని మావోయిస్టులకు పిలుపునిచ్చారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఛత్తీస్‌గఢ్ చేరుకున్న అమిత్ షా.. రాయ్‌పుర్ అటల్ నగర్‌లో నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ (ఎన్ఎఫ్ఎస్‌యూ) క్యాంపస్, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రసంగించారు. "ప్రతిసారి వర్షాకాలంలో పరిస్థితులను అనుకూలంగా తీసుకుని మావోయిస్టులు విశ్రాంతి తీసుకునేవారు. కానీ, ఈసారి వర్షాకాలంలో వారిని నిద్రపోనివ్వం. 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా మరింత ముందుకెళ్తాం" అని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టులు లొంగిపోవాలని, ఆయుధాలు వీడి.. అభివృద్ధి ప్రయాణంలో చేరాలని పిలుపునిచ్చారు. వారితో చర్చలు అవసరం లేదన్నారు. సాయుధ పోరాటాన్ని వదులుకుని జనజీవన స్రవంతిలో చేరే వారికి మరింత సాయం చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు.

**అమెరికా దాడులు.. ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ఫోన్**

2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే ప్రధాని మోదీ దార్శనికత చాలా స్పష్టంగా ఉందని అమిత్ షా అన్నారు. "మా ప్రభుత్వం కేవలం ఆవిష్కరణలు, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధిపైనే దృష్టి పెట్టడం లేదు. సకాలంలో న్యాయం అందించేందుకూ చర్యలు తీసుకుంటోంది. కొత్త చట్టాలు దీనికి దోహదపడతాయి" అని తెలిపారు. ఇదిలా ఉండగా.. నక్సలిజం సమస్యపై ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఝార?ండ్, ఒడిశా ఉన్నతాధికారులతో అమిత్ షా సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.

### రాహుల్‌కు 'మేకిన్ ఇండియా' అంటే ఏంటో తెలియదు



**ముంబయి:** 'మేకిన్ ఇండియా' కాస్తా 'అసెంబ్లింగ్ ఇండియా'గా మారిందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన పోస్టుపై మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ మండిపడ్డారు. రాహుల్‌కు మేకిన్ ఇండియా అంటే ఏమిటో తెలియదన్నారు. అంతేకాకుండా మన దేశంలో ఏం తయారవుతుందో కూడా ఆయనకు తెలియదని ఆక్షేపించారు. ముంబయిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యూపీఏ ప్రభుత్వ హయాంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉండేదని, ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక పదేళ్లలో దేశాన్ని ఐదో ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దారని కూడా ఆయనకు తెలియకపోవచ్చని విమర్శించారు. రాబోయే రెండేళ్లలో దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అవుతుందని తెలిపారు. రాహుల్ కొంత హోం వర్క్ చేయాలని హితవు పలికారు. ప్రధాని మోదీ నినాదాలివ్వడంలోనే ఆరితేరారని, దేశ సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. 'మేకిన్ ఇండియా' నినాదంతో మోదీ ఊదరగొడుతున్నా దేశంలో ఉత్పాదకత కనిష్ఠ స్థాయికి పడిపోయిందని, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. 'మేకిన్ ఇండియా' కాస్తా 'అసెంబ్లింగ్ ఇన్ ఇండియా'గా మారిందని ధ్వజమెత్తారు. దిల్లీలోని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ మార్కెట్ 'నెహ్రూ ప్లేస్'లో తాజాగా పర్యటించిన రాహుల్.. అక్కడ పనిచేసే టెక్నీషియన్లతో ముచ్చటించిన వీడియోను ఆయన షేర్ చేసుకున్నారు.

### 'పహల్గామ్' ఉగ్రవాదులకు ఆశ్రయం.. ఇద్దరు అరెస్ట్




న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడిలో భాగస్వామ్యం కలిగిన ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన ఇద్దరిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)ఆదివారం అరెస్టు చేసింది. వీరిని పహల్గామ్‌కు చెందిన పర్వైజ్ అహ్మద్ జోథర్, బషీర్ అహ్మద్ జోథర్‌లుగా గుర్తించింది. పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా (ఎల్ఈటీ)తో సంబంధం కలిగిన ముగ్గురు సాయుధ ఉగ్రవాదులకు వీరు ఆశ్రయం కల్పించడంలో పాటు వారికి ఆహారం, ఇతర సదుపాయాలు కల్పించారని ఎన్ఐఏ ఒక ప్రకటనలో తెలిపింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ ఉగ్రదాడి కేసుపై ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఈ దాడికి ముందు హిల్ పార్క్ ప్రాంతంలోని ఈ ఉగ్రవాదులను నిందితులు దాచి ఉంచారని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. విచారణ సమయంలో పర్వైజ్, బషీర్ ఈ ఉగ్రదాడిలో పాల్గొన్నవారి గుర్తింపులను వెల్లడించారని, వారు పాకిస్తానీ జాతీయులని నిర్ధారించారని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. పర్యాటకులను వారి మతపరమైన గుర్తింపు ఆధారంగా ఉగ్రవాదులు దాడులకు పాల్పడ్డారు. ఇది ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో జరిగిన భారీ ఉగ్రదాడులలో ఒకటిగా నిలిచింది. చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివారణ) చట్టం, 1967లోని సెక్షన్ 19 కింద వీరిద్దరినీ అరెస్టు చేశారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని బైసరన్ లోయలో పాకిస్తాన్ ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపి, 26 మందిని పొట్టనపెట్టుకున్నారు. ఈ దాడుల్లో16 మంది గాయపడ్డారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన





**జగిత్యాల జూన్ 22 ప్రజావినికిడి.:**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని నేరెళ్ల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయిల్ పామ్ పంట సాగు లాభాలపై ఉద్యాన వన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి, పంట మార్పిడి అవసరంతో, వంటనూనెలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుపై సబ్సిడీ అందించి, రైతులను ప్రోత్సహిస్తుందని, రైతులంతా ఆయిల్ ఫామ్ పంట సాగు పై దృష్టి పెట్టి, సాగు చేసి అధిక లాభాలు పొందాలని అధికారులు సూచించారు.జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో సెప్టెంబర్ 4న ఆయిల్ పామ్ ప్యాక్టరీ కి భూమి పూజ చేనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అనంతరం సదస్సు లో పాల్గొన్న రైతులను మున్నూరుకాపు రైతు సంఘం అధ్యక్షుడు, న్యాయవాది జాజాల రమేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ అన్వేష్, అధికారులు మండల ఫీల్డ్ ఆఫీసర్ రమణ, శ్రీయ , రైతులు జంగిలి తిరుపతి, సంపేట నర్సయ్య , వేముల మల్లేశం, బోనగని గంగాధర్, జాజాల రాయనర్సు, చిన్నన్న, ధావన్ పెల్లి ఉషన్న, సాయన్న, బంబన్న , రాజయ్య,ఐక్కయ్య, లక్ష్మిరాజం,రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పసి పాపపై తెగిపడ్డ ఫ్యాన్

## సిబ్బంది నిర్లక్ష్యం అంటున్న ప్రజలు



**ఆదిలాబాద్ జూన్ 22 ప్రజావినికిడి,:**గుడిహతన్నూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రమాదవశాత్తు సీలింగ్ ఫ్యాన్ పసిపాప తల పై పడిన ఘటన చోటుచేసుకుంది ఆ పాప రెండురోజుల క్రితం జన్మించింది మండలం లోని కొద్దుగూడ గ్రామానికి చెందిన పాయల్ అనే మహిళ రెండు రోజుల క్రితం గుడిహత్నూర్ ప్రాథమిక ఆసుపత్రిలో పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది అయితే ఉదయం తల్లి, పాప ఉన్న బెడ్ పై ప్రమాదవశాత్తు సీలింగ్ ఫ్యాన్ తెగిపడింది.. ఈ ఘటనలో పాపకు గాయాలు కాగ, చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని రిమ్స్ కు తరలించారు వైద్య సిబ్బంది విధులు నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదంజరిగిందని, హాస్పిటల్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటే ఈప్రమాదం జరిగేది కాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా మోదీ సర్కార్

**జగిత్యాల జూన్ 22 ప్రజావినికిడి,:**



ప్రపంచ దేశాల సరసన భారత్ వెలిగిపోవడం వెనుక 11 ఏండ్ల మోదీ సర్కార్ చేపట్టిన వికసిత్ భారత్ లక్ష్యం దిశలో భాగమేనని బిజెపి రాష్ట్ర నాయకులు మంచే రాజేష్ అన్నారు. ఆదివారం బుగ్గారం మండలంలోని వెల్గొండ గ్రామ శక్తి కేంద్రంగా ఆ మండల బిజెపి అధ్యక్షులు మేడవేణి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ రచ్చ బండ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మంచే రాజేష్ మాట్లాడుతూ

వికసిత భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ పాలన దేశ ప్రజలందరికీ అమృత కాలం లాంటిదని మంచే రాజేష్ పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దశ, దిశకు మార్చిందని, భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని, సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రధాని మోదీ ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందని అన్నాడు. 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వంలో చేసిన వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుంచి సంరక్షణ, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వ లక్ష్యాలు దేశానికి, ప్రపంచానికి చూపించారన్నారు. అనంతరం బుగ్గారం మండల బిజెపి అధ్యక్షులు మేడ వేణి శ్రీధర్ మాట్లాడుతూ మరుగుదొడ్ల విషయంలో, ఎన్.ఆర్.ఈజి ఎస్ నిర్మాణం చేపడుతున్న సి. సి.రోడ్ల నిర్మాణంలో విద్యుత్ ఎల్ ఈ.డి.ఐ మార్క్స్ లైట్ లలో, కిట్ల కానీ జన్ దన్ ఖాతాలలో, ఆరోగ్యశ్రీలో, అన్నదాతల సబ్సిడీ విషయంలో నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటేనే మన రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని మెడవేణి శ్రీధర్ గుర్తుచేశారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో బుగ్గారం మండల కార్యదర్శి పల్లికొండ అనిల్, బుగ్గారం మండల్ ఉపాధ్యక్షుడు పెరిక తిరుపతి, బూతూ అధ్యక్షుడు దావన పెల్లి పోచరాజు, రెంటం శ్రీనివాస్, నాన్నవేణి అంజన్న, శనిగరపు గంగన్న, గోవిందుల మల్లేష్, బొంగురాల బుచ్చన్న, అక్కల శ్రీనివాస్ పోగుల నరేష్, దశర్తి నరేష్, అన్నారపు వెంకటేష్, అక్కల రాజన్న, అప్పాల నరేష్, పుట్ట కొక్కుల రమేష్, అక్కల రాజకుమార్, పదాది కారులు, బీజెపి కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు రైతులకు ఇవ్వాలి

**ఆదిలాబాద్ జూన్ 22 ప్రజావినికిడి,:**



వానకాలం పంటలకు పెట్టుబడికి రాష్ట్ర ప్రభుత్వం రైతుల అకౌంట్ లలో వేసిన రైతు భరోసా డబ్బులు బ్యాంకులు రైతులకు ఇవ్వాలని భారాస నాయకుడు సాబ్లే సంతోష్ సింగ్ అన్నారు.ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు రుణమాఫీ కానీ రైతుల అకౌంట్లలో పడ్డ రైతు భరోసా డబ్బులను బ్యాంకు అధికారులు హోల్డ్ లో పెట్టి ఆ డబ్బులను రైతులు తీసుకోకుండా అడ్డుకోవడాన్ని ఆయన ఖండించారు. ముందే రుణమాఫీ కాక నష్టపోయిన రైతులు ఇప్పుడు పెట్టుబడి సహాయం అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతు భరోసా డబ్బులు రైతులకు అందేలా బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసి చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ముప్పై శాతానికి పైగా ఉన్న రైతుల రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# నిత్యం నిరుపేద కుటుంబాలకు సేవలందిస్తున్న జిఎంఆర్ ఫౌండేషన్



**సంగారెడ్డి జూన్ 22 ప్రజావినికిడి,:**నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండలం మొర్గి గ్రామం లోసామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండే జిఎంఆర్ ఫౌండేషన్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకుంది. నాగలిగిద్ద మండలం మొర్గి గ్రామానికి చెందిన గొల్ల మల్లప్ప ప్రేమల నిరుపేద కుటుంబానికి నెల రోజుల పాటు సరిపడే నిత్యవసర సరుకులను అందజేసింది.ఈ కార్యక్రమం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ సూచన మేరకు నిర్వహించబడింది. ఆ కుటుంబానికి ఆర్థిక మరియు మానసికంగా ధైర్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ సహాయ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పరశురాం రెడ్డి ,8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తుకారాం,శ్రీనివాస్ సాగర్, భీమ్ ఆర్మీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారాం,మోర్గి గ్రామ పెద్దలు వినోద్ కుమార్,అశోక్,సత్యప్పా, నాభిసాబ్, సెరోమణి,కళ్ళప్ప,గుండప్ప,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహించారు.సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సహాయం చేయడంలో జిఎంఆర్ ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## మైనర్ అమ్మాయి పై లైంగిక వేధింపులకు పాల్పడిన

# ఎనిమిది మంది అరెస్ట్, రిమాండ్.

**ఇచ్చోడ పోలీస్ మరియు షీ టీం బృందం స్పెషల్ ఆపరేషన్.**

**బాధితురాలని శారీరకంగా మరియు మానసికంగా వేధించిన యువకులు.**

**గుడియత్నూర్ పోలీస్ స్టేషన్ నందు నిందితులపై పోక్సో కేసు నమోదు.**

**నిందితులలో ఇద్దరు మైనర్లు, ఆరుగురు మేజర్లు.**

**నిందితుల వద్ద నుండి ఏడు మొబైల్ ఫోన్ లు స్వాధీనం.**

**మహిళలకు అండగా ఆదిలాబాద్ షీ టీమ్ బృందం.**

**షీ టీం కొరకై 8712659953 నెంబర్ కు సంప్రదించండి.**

**ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్**















**ఆదిలాబాద్ జూన్ 22 ప్రజావినికిడి,:**

వివరాలలో ఒక మైనర్ అమ్మాయితో చిన్ననాటి నుండి స్నేహం పేరుతో దగ్గరై అమ్మాయితో సోషల్ మీడియా నందు సెల్ ఫోన్ సహాయంతో మైనర్ యువకుడు చాటింగ్ చేయడం జరిగింది, ఆ మైనర్ అమ్మాయితో చేసిన చాటింగ్ ను తల్లిదండ్రులకు ప్రజలకు తెలియజేస్తానని బెదిరించి, అమ్మాయితో నగ్నంగా వీడియో కాల్ చేయాలని బెదిరించి, దానిని రికార్డు చేసి, మైనర్ అమ్మాయి వీడియోను తన స్నేహితులకు ఒకరి తర్వాత ఒకరికి పంపించి రాక్షసానందం పొంది, అమ్మాయిని లైంగికంగా మరియు మానసికంగా వేధించిన ఎనిమిది మందిపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు పోక్సో కేసు నమోదు అయిందని ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ తెలిపారు. వివరాలలో మైనర్ బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయింది, మైనర్ బాధితురాలిని స్నేహం పేరుతో సోషల్ మీడియా నందు చాటింగ్ చేసిన మైనర్ యువకుడు, ఈ చాటింగ్ ఆధారంగా మైనర్ అమ్మాయిని వేధించడం బ్లాక్మెయిలింగ్ కి పాల్పడుతూ, తనతో నగ్నంగా వీడియో కాల్ మాట్లాడాలని లేనియెడల చాటింగ్ తల్లిదండ్రులకు ప్రజలకు సోషల్ మీడియా నందు ఉంచుతానని బెదిరించగా, బాధితురాలు నగ్నంగా వీడియో కాల్ చేసిన సందర్భాన్ని రికార్డు చేసుకుని తన స్నేహితులైన మిగిలిన నిందితులతో పంచుకొని రాక్షసానందాన్ని పొందడం జరిగింది. ఈ సందర్భంగా నిందితులు మహిళను వేధించడం, మహిళతో అసభ్యంగా ప్రవర్తించడం, మహిళను లైంగికంగా వేధించడం లాంటివి చేయడంతో షీ టీం బృంద సహాయంతో, గుడిహత్నూర్, ఇచ్చోడ పోలీసులు సీఐ బండారి రాజు ఆధ్వర్యంలో పైన పేర్కొన్నటువంటి ఎనిమిది మందిని అందులో ఇద్దరు మైనర్ లను గౌరవ న్యాయమూర్తి ముందు ఉంచగా రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. మహిళలకు అండగా ఆదిలాబాద్ షీ టీం బృందం ఎల్లవేళలా సహకరిస్తుందని, మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా 8712659953 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలు చేసే పనులపై ఓ కంటితో కనిపెడుతూ ఉండాలని, వారి ప్రతి ఒక్క అంశాన్ని పరిగణిస్తూ ఉండాలని తెలిపారు.

**అభియోగము పొందిన వ్యక్తుల పేర్లు:-**

1) మైనర్, **s/o** రుక్మాజీ. వయస్సు: 16 సంవత్సరాలు.
2) మైనర్, **s/o** శంకర్, వయస్సు: 15 సంవత్సరాలు.
(మైనర్లను ఇద్దరినీ ప్రత్యేకంగా రిమాండ్ సీడీతో గౌరవనీయ జువెనల్ కోర్ట్ జడ్జి, ఆదిలాబాద్ ముందు హాజరు పరచడం జరిగింది).
ఎ1) సజ్జన్వార్ వంశీ కృష్ణ(20) ,**s/o** సజ్జన్వార్ బ్రహ్మం.
ఎ2) పవార్ తరుణ్(18) , **s/o** పవార్ ఐనేశ్ ఏ దినేశ్.
ఎ3) సాబ్లే బాలవంత్ సింగ్(18) , **s/o** సాబ్లే లఖన్ సింగ్.
ఎ4) గుండల్వార్ వరుణ్(18), **s/o** గణపతి.
ఎ5) కారడ్ సుధీర్(28), **s/o** కారడ్ తుల్సిరామ్.
ఎ6)ముర్కుటే విట్టల్(23), **s/o** విష్ణు.

# స్థానిక సంస్థల ఎన్నికల కొరకే రేవంత్ రెడ్డి పథకాలు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జూన్ 22 ప్రజావినికిడి,:**నారాయణఖేడ్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , స్థానిక సంస్థల ఎన్నికల కొరకే ప్రజలను మాయ చేసి అందుకు రైతుబంధుకాని, ఇందిరమ్మ ఇంట్లో భూమి పూజ కార్యక్రమాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికలు జరగగానే ఈ పథకాలను నిలిపివేస్తారని ప్రజలను అమాయకులను చేసి ఓట్లను దండుకోవాలని చూస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు ప్రజలు కూడా గమనించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను గ్రహించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని తెలిపారు. మీకు పేదల మీద చిత్తశుద్ధి ఉంటే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అడ్వాన్సుగా పైసలు వారి అకౌంట్లో జమ చేసి వారికి ఇండ్లను నిర్మించుకునే విధంగా చేయాలని తెలిపారు. ఎన్నికల ముందు ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వడం లేకుండా రైతులను మోసం చేస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు జగదీశ్వర్ చారి, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచులు సంగప్ప, వెంకటేశం, అడ్వకేట్ లక్ష్మణరావు,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే

# మా ప్రభుత్వ లక్ష్యం

## : సంగారెడ్డి చైర్ పర్సన్



**సంగారెడ్డి జూన్ 22 ప్రజావినికిడి,:**

సంగారెడ్డి పట్టణంలోనిఅన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని టీజిఐసి చైర్ పర్సన్ అన్నారు. సంగారెడ్డిలోని ప్రభుత్వ అత్యధిక గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అన్ని వాటిల్లో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించేలా కమిటీ సభ్యులు చూడాలని చెప్పారు. సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ పాల్గొన్నారు.

# నాగార్జున, ధనుష్ నటన అద్భుతం

## 'కుబేర' సక్సెస్ మీట్ లో చిరంజీవి



ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రలలో, విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన 'కుబేర' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి ఆదరణ పొందుతోంది. ఈ సినిమా జూన్ 20న విడుదలైంది. ఈ నేపథ్యంలో, చిత్ర బృందం ఆదివారం హైదరాబాద్‌లో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా ధనుష్.. చిరంజీవి కాళ్లకు నమస్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

వేదికపై చిరంజీవి మాట్లాడుతూ, "ఈ సక్సెస్ మీట్ నా సక్సెస్ మీట్‌లా అనిపిస్తోంది, చాలా సంతోషంగా ఉంది. ఇక్కడున్న వాళ్లంతా నాకు తెలిసినవాళ్లే. 'కుబేర' సినిమా గురించి నాగార్జున గతంలోనే నాతో మాట్లాడుతూ, ఇందులో తాను ఓ విభిన్న పాత్ర పోషిస్తున్నానని, ధనుష్ హీరో అని చెప్పాడు. ఈ సినిమా తనకు ఎలాంటి విజయాన్ని అందిస్తుందని అప్పట్లో చెప్పాడో, ఇప్పుడు ఆ విజయాన్ని అందుకున్నాడు. హీరోగానే నటిస్తానని ఎవరూ అనుకోవడం సరికాదు. ఈ కథలో నాగార్జున పాత్రను శేఖర్ ఊహించుకోవడం, దానికి నాగార్జున ఒప్పుకోవడమే ఈ సినిమా తొలి విజయం అని నేను భావిస్తున్నాను," అని అన్నారు. ధనుష్ నటన గురించి ప్రస్తావిస్తూ, "ఒక సన్నివేశంలో బిచ్చగాడి పాత్రలో ఉన్న ధనుష్‌ను నేను గుర్తుపట్టలేకపోయాను. అంతగా ఆ పాత్రలో ఒదిగిపోయాడు. సినిమాలో సన్నివేశాలు చూస్తుంటే వాస్తవ సంఘటనలు చూస్తున్నట్లే అనిపించింది కానీ, సినిమా చూస్తున్నట్లు అనిపించలేదు" అని మెచ్చుకున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ములపై ప్రశంసలు కురిపిస్తూ, "శేఖర్ కమ్ముల తీసింది పది సినిమాలే అయినా, ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడు. దర్శకుడిగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇటీవల నన్ను కలిశాడు. ఓ సినిమా షూటింగ్‌లో నన్ను మొదటిసారి చూశానని, అప్పుడు అక్కడున్న వారిలో తనే ఎత్తుగా ఉండటంతో నేను పిలిచి ఉంటానని నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాడు. దర్శకుడిని కావాలని అతడు ఆ రోజే నిర్ణయించుకోవడం నాకు గర్వంగా ఉంది. అతని సినిమాలన్నీ వాస్తవికతకు దగ్గరగా ఉంటాయి," అని చిరంజీవి పేర్కొన్నారు.

**చిరంజీవి నా లక్కీ ఛార్మ్: శేఖర్ కమ్ముల**

దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, "చిరంజీవి గారు నా లక్కీ ఛార్మ్ అయిపోయారు. ఈ వేడుకకు వచ్చినందుకు చాలా థాంక్స్ సర్. కాలేజీ రోజుల్లో మిమ్మల్ని కలిశాను. అప్పుడు మీరు ఇచ్చిన షేక్‌హ్యాండ్ నాకు ఇప్పటికీ గుర్తుంది. ఎప్పటికైనా మీతో సినిమా చేయాలన్న నా కలను ఇటీవల మిమ్మల్ని కలిసినప్పుడు చెప్పాను. మీరు నాకెంతో ఆత్మీయులు అనిపిస్తుంటుంది" అని అన్నారు. సినిమా విజయం గురించి చెబుతూ, "ఇలాంటి విభిన్న కథాంశాన్ని ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారోనని కొంత సందేహం ఉండేది. కానీ, మొదటి రోజు మొదటి ఆటతోనే నా అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. ప్రేక్షకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ రుణం తీర్చుకోలేనిది. మీ ఆదరణే ఇలాంటి మరెన్నో చిత్రాలు తీయడానికి ధైర్యాన్ని ఇస్తుంది. ఎప్పుడూ అండగా నిలిచే మీడియాకు ధన్యవాదాలు" అని తెలిపారు. సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్‌ను





ఎంపిక చేయడంపై కొందరు సందేహాలు వ్యక్తం చేశారని, కానీ ఆయనతో కలిసి పనిచేయాలని అందరికీ ఉంటుందని, తాము గతంలోనే కలిసి పనిచేయాల్సి ఉందని శేఖర్ కమ్ముల వివరించారు. ప్రతి సన్నివేశాన్ని తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి చిత్రీకరించామని తెలిపారు. "మా అమ్మ నాగార్జున నటనను మెచ్చుకుంటూ 'కుర్రాడు బాగా నటించాడు' అంది. ధనుష్ నటనను కూడా ప్రశంసించింది. సినిమా నిడివి ఎక్కువైందని అందరూ అంటుంటే, మా అమ్మ మాత్రం 'మరో 10 నిమిషాలు ఉంటే బాగుండేది' అని చెప్పింది" అంటూ సరదాగా పంచుకున్నారు.

**కుబేర నాకు మరో మెట్టు: రష్మిక**

నటి రష్మిక మందన్న మాట్లాడుతూ, "నా సినీ ప్రస్థానంలో చిరంజీవి గారు ఒక భాగమయ్యారు (ఆమె నటించిన పలు చిత్రాల వేడుకలకు చిరంజీవి హాజరుకావడాన్ని ఉద్దేశిస్తూ). ఏదైనా సినిమా అంగీకరించే ముందు చాలా సందేహాలు ఉంటాయి. కానీ, 'కుబేర' విషయంలో అలాంటిదేమీ లేదు. దర్శకుడు ఎలా చెబితే అలా సమీర పాత్రను పోషించాను. ఇలాంటి పాత్ర నాకు దక్కినందుకు నాకే ఆశ్చర్యంగా ఉంది. నటిగా నన్ను మరో మెట్టు ఎక్కించిన చిత్రమిది. శేఖర్ గారు, నాగార్జున గారు, ధనుష్ గారు, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ గారు.. ఈ సినిమాకి మూల స్తంభాల్లాంటి వారు," అని ప్రశంసించారు.



## విజయ్ దేవరకొండపై అట్రాసిటీ కేసు

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తాజాగా మరో వివాదంలో చిక్కుకున్నారు. ఇటీవల నిర్వహించిన 'రెట్రో' ప్రీరిలీజ్ వేడుకల్లో ఆయన చేసిన వ్యాఖ్యలపై గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విజయ్ దేవరకొండ వ్యాఖ్యలు ఆదివాసీలను అవమానించేలా ఉన్నాయని మండిపడుతున్నాయి. దీనిపై ఆదివాసులు, గిరిజన సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడంతో పాటు చాలాచోట్ల ఆ సంఘాల ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద విజయ్ దేవరకొండపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హీరో వ్యాఖ్యలపై విచారణ జరిపుతున్నట్లు వారు వివరించారు.తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ కొన్ని కామెంట్స్ చేశారు. 'పాకిస్తాన్ మీద ఇండియా ఎటాక్ చేయాల్సిన పనే లేదని.. అక్కడి ప్రజలకు విరక్తి వచ్చి వాళ్ల ప్రభుత్వం వాళ్లే మీద ఎటాక్ చేస్తారన్నారు. కరెంట్, నీళ్లు లేకుండా ఆ దేశంలో పరిస్థితులు ఇదే విధంగా కంటిన్యూ అయితే..500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ కొట్టుకున్నట్లు బుద్ధి లేకుండా, పని లేకుండా కొట్లాడుతారన్నారు. మనమంతా సమష్టిగా కలిసి ఉండాలి' అని అన్నారు. విజయ్ దేవరకొండ ఆదివాసులను అవమానించేలా మాట్లాడారని ట్రైబల్స్ లాయర్స్ అసోసియేషన్ బాపూనగర్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ చౌహాన్ కిషన్ సహా గిరిజన సంఘాలు తప్పుబట్టాయి.

## నిజ జీవితంలా తెరపై కనిపించాలనుంది

### కానీ సాధ్యం కాదన్న డిప్యూటీ సీఎం



ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన సినీ, రాజకీయ ప్రస్థానంపై పలు ఆసక్తికర విషయాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. తాను ఇప్పటివరకు పోషించిన పాత్రల్లో ఏ ఒక్కటీ తనకు పూర్తిస్థాయిలో సంతృప్తినివ్వలేదని ఆయన వ్యాఖ్యానించారు.

పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఇప్పటిదాకా నేను చేసిన ఏ పాత్ర కూడా నా మనసుకు పూర్తిగా దగ్గరవ్వలేదు. ప్రతి పాత్రలోనూ కొన్ని అంశాలు మాత్రమే నాకు నచ్చాయి. నిజ జీవితంలో నేను ఎలా ఉంటానో, తెరపైనా అలాగే కనిపించాలని నా కోరిక. కానీ, సినిమాల్లో అది కుదరకపోవచ్చు. అలాంటి సినిమాకు జనాదరణ లభించదేమో!" అని అన్నారు.భారతీయ సినిమా రంగం గురించి మాట్లాడుతూ, ఒకప్పుడు బాలీవుడ్‌లో దేశ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే మంచి చిత్రాలు వచ్చేవని గుర్తుచేశారు. "ప్రస్తుతం 'దంగల్' వంటి ప్రభావవంతమైన సినిమాలు రావడం లేదు. ప్రేక్షకుల అభిరుచులకు తగిన కథలను అందించడంలో వారు వెనుకబడుతున్నారేమో!" అని అభిప్రాయపడ్డారు.నటన నుంచి రాజకీయాల్లోకి ప్రవేశించడం గురించి పవన్ వివరిస్తూ, తన తండ్రి తనకు స్ఫూర్తి అని తెలిపారు. "నేను నటుడిని కావాలని గానీ, సినిమాల్లోకి రావాలని గానీ ఎప్పుడూ అనుకోలేదు. మాది ఒక మధ్యతరగతి కుటుంబం. మా నాన్నగారు ప్రభుత్వ ఉద్యోగి, ఆయనకు కమ్యూనిస్టు భావజాలం ఉండేది. ఆయన ప్రభావం వల్లే మా కుటుంబ సభ్యులందరికీ రాజకీయాలపై కొంత అవగాహన ఏర్పడింది. నేను అనుకోకుండానే సినిమాల్లోకి అడుగుపెట్టినా, నా దృష్టి ఎప్పుడూ సమాజంపైనే ఉండేది. ఆ ఆలోచనల నుంచే రాజకీయాల్లోకి ప్రవేశించాను" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## పెళ్లయ్యాక అవకాశాలే కరువయ్యాయి



అదితి రావు హైదరి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. సమ్మోహనం, చెలియా లాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా బాగానే దగ్గరైంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తున్న అదితి రావు హైదరి కెరీర్లో ప్రస్తుతం సినీ ఆఫర్లు కరువయ్యాయి. ఒకప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న అదితి ఇప్పుడు చేతిలో పెద్దగా ఆఫర్లు లేక ఖాళీగా ఉంటోంది.గత కొన్నేళ్లుగా సినీ హీరో సిద్ధార్థ్ తో ప్రేమాయణంను నడిపించిన అదితి, గతేడాది అతన్ని పెళ్లి చేసుకుని మరోసారి పెళ్లి జీవితంలోకి ఎంటరైంది. సిద్ధార్థ్ ను పెళ్లి చేసుకున్న తర్వాత తన కెరీర్ ఎలా ఉందనే విషయాన్ని అదితి వెల్లడించింది. రీసెంట్ గా జరిగిన ఓ ఇంటరాక్షన్ లో భాగంగా అదితి తన కెరీర్ గురించి మాట్లాడి హాట్ టాపిక్ గా మారింది.తనకు పెళ్లయ్యాక పెద్దగా ఆఫర్లు రాలేదని, పర్సనల్ లైఫ్ లో పెళ్లి, పిల్లలు లాంటి మైల్ స్టోన్స్ తర్వాత హీరోయిన్లు రెగ్యులర్ గా ఎదుర్కొంటున్న ఛాలెంజెస్ గురించి అదితి మాట్లాడింది. అదితికి అందానికి అందం, టాలెంట్ కు టాలెంట్, భారీ సంఖ్యలో ఫ్యాన్స్ ఉన్నప్పటికీ పెళ్లి తర్వాత తనకు ఆఫర్లు రాకపోవడమేంటని అందరూ ఆశ్చర్యపోతున్నారు.అయితే అదితి అవకాశాలపై మాట్లాడటం ఇదేం మొదటిసారి కాదు, గతంలో కూడా ఓ సారి అదితి ఈ విషయంపై మాట్లాడింది.



కాకపోతే అప్పుడు హీరామండి సినిమాలో తన పాత్రకు వచ్చిన గుర్తింపు చూశాక వరుస అవకాశాలు క్యూ కడతాయనుకుంటే అసలు ఆఫర్లే కరువయ్యాయని కామెంట్ చేసింది. ఇప్పుడు పెళ్లయ్యాక ఆఫర్లు రావడం లేదంటోంది. ఏదేమైనా ఈ విషయంలో అదితి మాట్లాడిన తర్వాత ఇండస్ట్రీలో పెళ్లయ్యాక హీరోయిన్లను చూసే విధానంలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## 'శక్తిమాన్' లో హీరో అల్లు అర్జున్ కాదట!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మలయాళ దర్శకుడు బాసిల్ జోసెఫ్ కలయికలో 'శక్తిమాన్' అనే భారీ ప్రాజెక్ట్ తెరకెక్కనుందంటూ గత కొన్ని రోజులుగా సినీ వర్గాల్లోనూ, సోషల్ మీడియాలోనూ జోరుగా ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ ఊహాగానాలకు దర్శకుడు బాసిల్ జోసెఫ్ తాజాగా తెరదించారు. ఈ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు.గత కొద్ది కాలంగా, అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాన్ని మలయాళంలో 'మిన్నల్ మురళి' వంటి విజయవంతమైన సినిమాను అందించిన దర్శకుడు, నటుడు బాసిల్ జోసెఫ్‌తో చేయనున్నారని, అది కూడా 90వ దశకంలో బుల్లితెర ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సూపర్ హీరో ధారావాహిక 'శక్తిమాన్' ఆధారంగా ఉండబోతోందని వార్తలు విస్తృతంగా వ్యాపించాయి. ఈ ప్రచారంపై బాసిల్ జోసెఫ్ స్పందిస్తూ, "ఆ కథనాల్లో నిజం లేదు. 'శక్తిమాన్' ప్రాజెక్ట్ పూర్తిగా బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌తోనే ఉంటుంది" అని తేల్చిచెప్పారు. దీంతో, ఈ సినిమా రణ్‌వీర్‌తోనే పట్టాలెక్కనుందనే విషయంలో స్పష్టత వచ్చినట్లయింది.నిజానికి, 'శక్తిమాన్' పాత్రతో ఓ భారీ సినిమాను రూపొందించాలని బాలీవుడ్‌లో చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో ఈ పాత్ర కోసం రణ్‌వీర్ సింగ్‌ను సంప్రదించినట్లు వార్తలు వచ్చినా, ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు దర్శకుడి ప్రకటనతో, ఆ సినిమా రణ్‌వీర్ సింగ్‌తోనే ఉండబోతోందని మరోసారి నిర్ధారణ అయింది

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613